

# ప్రభుత్వ ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రభుత్వం ద్వారా అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ధనరాజ్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం రోజున "స్వస్థ నారి – సశక్త పరివార్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా మెగా వైద్య శిబిరంను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరాన్ని మండల వైద్యాధికారి డాక్టర్ ఎ.మాధురి, డాక్టర్ నసీమ్ పర్యవేక్షణలో, జనరల్ ఫిజిషియన్, చిన్న పిల్లలవైద్యులు, గైనకాలజీ, చర్మ వ్యాధి నిపుణులు, కంటి వైద్యులు, చెవి, గొంతు, ముక్కు, మానసికానికి సంబందించిన ఎనిమిది విభాగాల వైద్య నిపుణులు




బుధవారం 24 సెప్టెంబర్ 2025 పేజీలు : 10

# కమిషన్ల కక్కుర్తి తోనే అప్పులు

- కాళేశ్వరం విద్యుత్ బిల్లులు తడిసి మోపేడు
- పేదల సంక్షేమమే సర్కారు లక్ష్యం
- ఇసుక సమస్య పరిష్కారానికి కృషి
- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి



## ఇబ్రహీంపూర్ మధురసా విద్యార్థులకు

# ఫుడ్ పాయిజన్

- పదిమంది విద్యార్థులకు వాంతులు విరోచనాలు అస్వస్థత,,,
- రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన వైనం,,,
- పేట ప్రభుత్వ ఆసుపత్రికి ఉటావుటినా మెదక్ కలెక్టర్,,,
- తక్షణం మంచి వైద్యం అందించాలని వైద్యులకు సలహా,
- అపరిశుభ్రత ఆహార నియమాలు
- పాటించక ఇలాంటి సంఘటనలు,,,
- పదిమంది విద్యార్థులు ఆరోగ్యంస్థిరంగా
- ఉన్నదని తెలిపిన కలెక్టర్,,,,,
- హాస్టల్లో కానీ రెస్టారెంట్లో గాని ఆహారం
- తీసుకునేటప్పుడు జాగ్రత్త వహించాలి,,,,
- ఆహార విషయములో వంటవాళ్లు శు భ్రంగా లేకపోతే చర్యలు,,,,,
- ప్రజలు కూడా పరిశుభ్రత ఉన్నచోటే ఆహారం తినాలి,,,
- అనారోగ్యానికి గురైన మదరసకు ప్రత్యేక వైద్య బృందం చికిత్సలు,,,,
- మెదక్ కలెక్టర్ రాహుల్



# మంత్రి శ్రీధర్ బాబును కలిసిన వంగరి నాగరాజు

**సిద్దిపేట,సెప్టెంబర్ 23(ప్రజాజ్యోతి):–** రేషన్ డీలర్ల సమస్యల పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబును కలిసి విన్నవించినట్టు సిద్దిపేట జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు వంగరి నాగరాజు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు గా ఏకగ్రీవంగా ఎన్నికైన అనంతరం మొదటిసారి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారిని కలిసి ఆశీర్వాదం తీసుకున్నట్లు నాగరాజు తెలిపారు. ఎన్నికల సమయంలో రేషన్ డీలర్ల కు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, గౌరవ వేతనం విషయమై కూడా ఆలోచించాలని కోరామన్నారు. ఆరు నెలల నుండి కేంద్రము నుండి వచ్చే కమిషన్ పెండింగ్ లో ఉందని, రాబోయే పండుగలను దృష్టిలో వచ్చే కమిషన్, గౌరవ వేతనం అమలుపరచాలని వినతి పత్రం అందించామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రతినిధులు కొమ్మ చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## మాటల్లోనే ప్రజాపాలన.. చేతల్లో రాజరికపు పాలన

### రాష్ట్రంలోని కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ సీనియర్ నేత క్యామ మల్లేశ్ తీవ్రస్థాయిలో విమర్శలు

**హైదరాబాద్ :** రాష్ట్రంలోని కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ సీనియర్ నేత క్యామ మల్లేశ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మాటల్లోనే ప్రజాపాలన.. చేతల్లో రాజరికపు పాలన నడుస్తోందని మల్లేశ్ ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో క్యామ మల్లేశ్ మీడియాతో మాట్లాడారు.ప్రజాస్వామ్యంలో అన్ని వ్యవస్థలు పరిపాలన చేస్తేనే ప్రభుత్వం ఉంటుంది. రాష్ట్రంలో స్థానికసంస్థల గడువు ముగిసినా ఎన్నికలు పెట్టలేదు. అడవిబిడ్డ సీతక్క పంచాయతీ రాజ్ శాఖామంత్రిగా ఉన్నారు. 20 నెలలు నుంచి ఎన్నికలు పెట్టలేని అసమర్థ స్థితిలో సీతక్క ఉన్నారు. మంత్రి పదవికి సీతక్క రాజీనామా చేయాలి అని మల్లేశ్ డిమాండ్ చేశారు.ఎంపీటీసీ, జడ్పీటీసీ పదవీకాలం ముగిసింది. ఎన్నికలు పెట్టకుండా రేవంత్ రెడ్డి సామంతరాజులను నియమిస్తారా. ప్రభుత్వంలో అసమర్థ మంత్రులుగా ఉండి ఏం చేస్తారు?? గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది. మంత్రులు, ఎమ్మెల్యేలు దోచుకోవడం, దాచుకోవడానికి పరిమితం అయ్యారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్నచోట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిలకు ప్రోటోకాల్ ఇస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజా తిరుగుబాటు తప్పదు అని క్యామ మల్లేశ్ హెచ్చరించారు.

## యువకుడితో గడిపి..అంతలోనే...

**హైదరాబాద్ :** వివాహేతర సంబంధాలు ప్రాణాలు తీస్తున్నాయి. కుటుంబాలను రోడ్డుకు ఈడ్చుతాయి. కొన్నిసార్లు హత్యలకు సైతం వెనుకాడటం లేదు. యువకుడితో వివాహేతర సంబంధం పెట్టుకున్న ఓ మహిళ అనుకోకుండా ఆత్మహత్య చేసుకుంది. వివాహిత ఉరేసుకుంటున్నది తన ఇంట్లో కావడంతో చుట్టుపక్కల వారిని సాయం అడగలేకపోయాడు. జాప్యం జరగడంతో వివాహిత ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘటన హైదరాబాద్ లోని నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సెప్టెంబర్ 21న జరిగింది.నాగోల్ ఇన్‌స్పెక్టర్ మక్బూల్ జానీ తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా రెడ్యాలకి చెందిన 38 ఏళ్ల మహిళకు వివాహమై, ఒక కుమారుడు ఉన్నాడు. ఆమె ఇంటి సమీపంలోని నాగోలులోని అంధుల కాలనీలో బానోత్ అనిల్ నాయక్ (24)తో ఆమెకు పరిచయం ఉంది. ఈ నెల 20న మహిళ తన మూడేళ్ల కుమారుడిని ఆసుపత్రికి తీసుకెళ్తున్నానని చెప్పి అనిల్ వద్దకు వెళ్లి గడిపింది. మరుసటి రోజు, అంటే సెప్టెంబర్ 21 రాత్రి వరకు అనిల్, వివాహిత కలిసే ఉన్నారు. రాత్రి అనిల్ కూరగాయలు తెచ్చేందుకు బయటకు వెళ్లొచ్చాడు. ఇంటికి వచ్చి చూడగా బాత్రూమ్‌లోకి వెళ్లి వివాహిత గడియ పెట్టుకుంది. తలుపు తీయమని యువకుడు పదే పదే అడిగినా ఎలాంటి స్పందన రాలేదు. అతను వెంటిలేటర్ నుండి చూడగా హ్యాంగర్‌కు చీరతో ఉరేసుకుంటున్నట్లు గమనించాడు. తర్వాత, తలుపు బద్దలు కొట్టి లోపలికి వెళ్లినా ప్రయోజనం లేకపోయింది. అప్పటికే వివాహిత చనిపోయి వేలాడుతూ ఉంది.

## పంటల వివరాలు నమోదు చేసుకోవాలి



**గజ్వేల్ సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)** ఈ వానాకాలంలో రైతులు సాగు చేసిన పంటల వివరాలను వెంటనే సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారుల వద్ద నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వసంతరావు తెలిపారు. మంగళవారం తీగుల్ గ్రామంలో జరుగుతున్న పంటల నమోదు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీలోగా పత్తి, 30వ తేదీలోగా మిగిలిన అన్ని పంటలను రైతులు తమ గ్రామ వ్యవసాయ విస్తీర్ణ అధికారుల వద్ద నమోదు చేసుకోవాలని సూచించారు. పంటల వివరాలు ఇప్పుడు నమోదు చేయించుకోనట్లయితే పంటలు అమ్మేటప్పుడు ఆన్లైన్ లో ఉన్న పంటలను మాత్రమే ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఈసారి నమోదు చేసిన తర్వాత పంటలు అమ్మేటప్పుడు ఎలాంటి మార్పులు చేర్పులు ఉండవని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సాయి ప్రసన్న రైతులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న నవరాత్రోత్సవాలు



**సిద్దిపేట, సెప్టెంబర్ 23(ప్రజాజ్యోతి):–** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సిద్దిపేట పట్టణంలోని భరత్ నగర్‌లో శ్రీ మహా జ్వాలా ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ పదో వార్షికోత్సవ వేడుకల రెండవ రోజు గాయత్రీ మాత దేవి రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారి పూజా కార్యక్రమంలో గిరి, అనూష దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, యూత్ అసోసియేషన్ సభ్యులు, భక్తులు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొనటంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# ఆకలి తీర్చడం ఆనందాన్ని ఇస్తుంది

**కమాన్ పూర్ :** ఆకలి తీర్చడం ఆనందాన్ని ఇస్తుందని సెంటినరీ కాలనీ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మేకల మాలతి అన్నారు.లయన్ డా.శరణ్య యాదవ్ పుట్టిన రోజు సందర్భంగా మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంపెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో అల్పాహార వితరణ చేశారు.లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ ఆవరణలో నిర్వహిస్తున్న “మీల్స్ ఆన్ వీల్స్” ద్వారా 729రోజులుగా నిత్య అల్పాహార పంపిణీలో భాగంగా మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ అడ్మినిస్ట్రేటర్ ,ప్రకృతి వైద్య నిపుణురాలు డాక్టర్ శరణ్య యాదవ్ పుట్టినరోజు సందర్భంగా డా.శరణ్య మారుతి యాదవ్ మరియు మాజీ జడ్పీటీసీ క్లబ్ డైరెక్టర్ గంటవెంకటరమణ రెడ్డి చేతుల మీదుగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత అల్పాహార వితరణ చేయడం జరిగింది. అనంతరం లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఎల్లపుడు




పేదల కోసం పనిచేస్తుంది అని తెలిపారు.పుట్టిన రోజు వేడుకలకు హంగు హర్భటాలతో ఎదుటివారికి కళ్లలో ఆనందం కలిగించడం కన్నా, అందులో నుండి చిన్నపాటి ఖర్చుతో ఆకలితో ఉన్నవారికి ఆహారం పెట్టి వారి కళ్లలో ఆనందం చూడాలనుకోవడం చాలా గొప్ప విషయం. ఉదయాన్నే రోగులు, బంధువులు ఆకలితో ఎదురుచూస్తున్న వారికి అల్పాహారం అందించడం ద్వారా మనసుకు సంతృప్తినిచ్చిందనీ తెలిపారు.ఇట్టి కార్యక్రమాన్ని మేము చెప్పగానే విజయవంతం చేసిన లైన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపెల్లి సభ్యులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు.మీరు కూడా మీ పుట్టిన రోజు , పెళ్లి రోజు మరియు ప్రత్యేకమైన రోజులలో మీ వంతుగా ఒక రోజు పేదవారికి ఆకలి చేయడానికి ముందుకు రావాలని కోరారు మరిన్ని వివరాలకు లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ 9014255745 కు సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మీల్స్ ఆన్ వీల్స్ కన్వీనర్ లయన్ బెల్లంకొండ జయపాల్ రెడ్డి, జోన్ చైర్మన్ లయన్ సాదుల వెంకటేశ్వర్లు, లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి అధ్యక్షులు లయన్ బొడకుంట రాంకిషన్, సెక్రటరీ లయన్ మిసాల సత్యనారాయణ ట్రెజరర్ లయన్ కళాశికం మహేందర్ రావు, ఇమిడియట్ పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ వేల్పుల రమేష్ ,ఉపాధ్యక్షులు లయన్ జక్కుల సాయిలు, సీనియర్ సభ్యులు లయన్ ఆరెపల్లి కుమారస్వామి , లయన్ దుబాసి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపూర్ మధురసా విద్యార్థులకు ఫుడ్ పాయిజన్

పదిమంది విద్యార్థులకు వాంతులు విరోచనాలు అస్వస్థత,,,
రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన వైనం,,,
,, పేట ప్రభుత్వ ఆసుపత్రికి ఉటావుటినా మెదక్ కలెక్టర్,,,
, తక్షణం మంచి వైద్యం అందించాలని వైద్యులకు సలహా,
,,, అపరిశుభ్రత ఆహార నియమాలు
పాటించక ఇలాంటి సంఘటనలు,,,
పదిమంది విద్యార్థులు ఆరోగ్యంస్థిరంగా
ఉన్నదని తెలిపిన కలెక్టర్,,,,,
. హాస్టల్లో కానీ రెస్టారెంట్లో గాని ఆహారం
తీసుకునేటప్పుడు జాగ్రత్త వహించాలి,,,,
,, ఆహార విషయములో వంటవాళ్లు శుభ్రంగా లేకపోతే చర్యలు,,,,,
ప్రజలు కూడా పరిశుభ్రత ఉన్నచోటే ఆహారం తినాలి,,,
అనారోగ్యానికి గురైన మదరసకు ప్రత్యేక వైద్య బృందం చికిత్సలు,,,,
మెదక్ కలెక్టర్ రాహుల్



**రాజ్ ప్రజా జ్యోతి రామాయంపేట సెప్టెంబర్ 23** ఆహార నియమాలు పాటించకుంటే అనారోగ్యంతో పాటు తీవ్ర అస్వస్థతో ప్రాణాపాయాలు కూడా జరగవచ్చని కనుక ఆహార పదార్థాలు తయారు చేసేవారు పరిశుభ్రంగా ఉండి తయారు చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ఆయన రామాయంపేట పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రిలో చేగుంట మండలం ఇబ్రహీంపూర్ మదరసకు చెందిన పదిమంది విద్యార్థులు తిన్న ఆహారం ఫుడ్ పాయిజన్ కాగా వాంతులు విరోచనాలతో అస్వస్థకు గురయ్యారు వారిని రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఇక్కడ వైద్యులు చేశారని విషయం తెలుసుకున్న మెదక్ కలెక్టర్ రామాయంపేట ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించారు డాక్టర్లను అడిగి అస్వస్థకు గురైన విద్యార్థుల పరిస్థితిని తెలుసుకొని పేట సందర్శించి విలేకరులతో మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలకు ముఖ్యంగా ఆహార పదార్థాలు తయారు చేసే వంటవాళ్లు పరిశుభ్రంగా ఉండక పోవడం కారణమన్నారు. అంతేకాకుండా పాత్రలను శుభ్రం చేయక పోవడంతో అందులోనే వంట చేయడం వల్ల బ్యాక్టీరియా వ్యాపించి కూడా ఫుడ్ పాయిజన్ ఏర్పడుతుందని అన్నారు. రెస్టారెంట్లలో హాస్టల్లో కూడా పరిశుభ్రత పాటించక వంట చేసే స్థలంలో కూడా పరిశుభ్రత లేకపోవడం వల్ల కూడా ఇలాంటి ప్రాణాంతక అస్వస్థత ఏర్పడతాయి. అన్నారు ప్రజలు కూడా పరిశుభ్రంగా ఉన్న ఆహార పదార్థాలను రెస్టారెంట్లలో హోటలలో హాస్టల్లో కూడా పరిస్థితులను గమనించి ఆహారాలను తీసుకోవాలన్నారు. తినుబండారాలు ఆహారాలు ఫలహారాలు చేసే అమ్మే ప్రాంతాలలో ఇలాంటి సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇబ్రహీంపూర్ మదరసకు ప్రత్యేక వైద్య బృందాలను పంపించామన్నా రూ. అక్కడ ఉన్న ఇంకా 25 మంది విద్యార్థులు ఎలాంటి అస్వస్థత లేదని తెలిసిందన్నారు. ఇక్కడ డాక్టర్లు కూడా ఫుట్ పాయిజన్ అయిన విద్యార్థులకు తగి న చికిత్స నిర్వహించి వైద్య సేవలు అందించడం వల్ల వారి ఆరోగ్య నిలకడగా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిహెచ్ఎంహెచ్ సృజన. క్లస్టర్ వైద్యఅధికారి అధికారి లింబాద్రి. స్పెషల్ ఆఫీసర్ శివ దయాల్. తదితరులు పాల్గొన్నారు

# సెప్టెంబర్ 26 ,,, 27 బ్లాక్ లెవెల్ క్రీడా పోటీలు,,,,,



శమై భారత్ యువ భారత్ సిద్దిపేట స్థానిక యువజ్యోతి ఆధ్వర్యంలో,,,,,, యూత్ వాలీబాల్ ఫుట్బాల్ షటిల్ పోటీలు,,, సెప్టెంబర్ 24 సాయంత్రం వరకు ఎంట్రీలు చేసుకోవాలి,,,,, భోజనాలు బహుమతులు ఉచిత ఎంట్రీలు,,, పోటీలలో యువత పాల్గొని విజయవంతం చేయాలి,,, ఆర్గనైజింగ్ కోఆర్డినేటర్ బొంతల సత్యనారాయణ ప్రజా జ్యోతి రామయంపేట్ సెప్టెంబర్ 23 మై భారత్ యువ భారత్ సిద్దిపేట మరియు స్థానిక యువజ్యోతి స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో రామాయంపేట పట్టణంలోని కళాశాల మైదానంలో సెప్టెంబర్ 26 ,,,, 27 తేదీలలో యూత్ క్లబ్ లకు యూత్ బ్లాక్ లెవెల్ వాలీబాల్ ఫుట్బాల్ షటిల్ పోటీలు బ్లాక్ లెవెల్నిర్వహించనున్నట్లు పీడ ఆర్గనైజింగ్ కోఆర్డినేటర్ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువజన్లో క్రీడా స్ఫూర్తి మానసిక మరి ఆరోగ్య కోసం క్రీడా పోటీలను నిర్వహించడమే కాకుండా కేంద్ర యువజన సర్వీసులు మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో క్రీడాకారులకు ఉచిత భోజనం సర్టిఫికెట్లు బహుమతులు ఉంటాయని ఆయన తెలిపారు బ్లాక్ లేబర్ ఈ టోర్నమెంట్లో శంకరంపేట్ చేగుంట రామాయంపేట నర్సింగ్ మండలాల నుండి యూత్ క్లబ్బులు యువజనులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఈ ఈ క్రీడా కార్యక్రమాన్ని విజయంతో చేయాలని ఆయన కోరారు క్రీడా కార్యక్రమాన్ని విజయంతో చేయాలని ఆయన కోరారు

# దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు.



**శివ్వంపేట ప్రజాజ్యోతి సెప్టెంబరు 23:** శివ్వంపేట మండలం గుండ్లపల్లి గ్రామంలో మొదటిసారిగా దుర్గామాత అమ్మవారిని నెలకొల్పి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో వైభవపేతంగా వేదమంత్రాలతో, వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గౌరి వెంకట్ రెడ్డి, గ్రామ తాజా మాజీ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, మహేందర్ యాదవ్, ఆంజనేయులు గుప్తా, శ్రీశైలం యాదవ్, వినయ్ గౌడ్, సతీష్, తిరుపతి రెడ్డి, మైపాల్ రెడ్డి, మహేష్, వినోద్, కృష్ణ గౌడ్, గడ్డం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్ తో వ్యక్తి మృతి



**వెల్దుర్తి ప్రజాజ్యోతి సెప్టెంబర్ 23** విద్యుత్ షాక్ తో బీహార్ కు చెందిన తాపీ మేస్త్రి మృతి చెందిన సంఘటన వెల్దుర్తిలో సోమవారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బీహార్ కు చెందిన తాపీ మేస్త్రి నారాయణ శర్మ (37) గత కొన్ని సంవత్సరాలుగా స్నేహితులతో కలిసి వెల్దుర్తిలో నివాసం ఉంటున్నాడు. ఈ క్రమంలో సోమవారం సాయంత్రం కూలి పనులు ముగించుకొని ఇంటికి రాగా, ఇంట్లో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ఇంటి పైకెక్కి నారాయణ శర్మతో పాటు తోటి మేస్త్రీలు కరెంట్ రిపేర్ చేస్తున్నారు. కరెంట్ రిపేర్ చేసే క్రమంలో విద్యుత్ షాక్ తగిలి కింద పడడంతో గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం తూప్రాన్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే నారాయణ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. సోదరుడు సంతోష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్దుర్తి ఎస్ఐ రాజు తెలిపారు.

## పారిశుధ్య కార్మికులకు దసరా కానుక

**ఎల్లవేళలా అందుబాటులో ఉంటా**

**సీనియర్ నాయకులు యేళ్ళగారి శ్రీనివాస్ రెడ్డి**




కొల్చారం (ప్రజాజ్యోతి) మండలం లోని పైతర గ్రామంలో గ్రామపంచాయతీ సిబ్బందికి దసరా పండుగ కానుకగా నూతన వస్త్రాలను మంగళవారం నాడు కాంగ్రెస్ సీనియర్ నాయకులు యెల్లు గారి శ్రీనివాస్ రెడ్డి అందచేశారు. .గ్రామాన్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేసి ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్న కార్మికులకు దసరా పండుగ కానుకగా నూతన వస్త్రాలు అందచేసినట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు, అంతేకాకుండా పంచాయతీ కార్మికులకు ఎల్లవేళల అండగా ఉంటానన్నారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు మరియు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాదబోయిన మల్లేశం, కార్తీకరాజు జాజుల కొండయ్య. అష్రఫ్, ఎల్లయ్యా యాకుబ్, శంకరయ్య. తదితరులు పాల్గొన్నారు..


## పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుల్ రాజన్న కు స్నేహితులు ఘనంగా సన్మానం



**కల్హే ర్ 23.సెప్టెంబర్ ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్న రాజన్న హెడ్ కానిస్టేబుల్గా పదోన్నతి పొందిన సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ స్నేహితులు మంగళవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, మాజీ సర్పంచ్ ప్రసాద్, సలమన్, డి.హెచ్.పి.ఎస్ జిల్లా కార్యదర్శి ఆనంద్, ఏ.ఐ. టి.యు.సి జిల్లా నాయకులు చిరంజీవి, ఏ.ఎస్.ఎఫ్.ఐ జిల్లా నాయకులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి
57 లక్షల రూపాయల విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** పేద మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తోందని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో.. నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, మున్సిపాలిటీలు, డివిజన్ ల కు సంబంధించిన 125 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా మంజూరైన 57 లక్షల 74 వేల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో మెరుగైన వైద్య సహాయం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని ఆయన అన్నారు. నియోజకవర్గంలో అర్హులైన లబ్ధిదారులకు పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపల్లి గ్రామంలో స్వాతంత్రం వచ్చిన నుండి సర్పంచ్ ఎన్నికలలో ఎస్సీ రిజర్వేషన్ రాలేదు.

మాల, మాదిగలకు సర్పంచ్ పదవి
పొందే హక్కు మా గ్రామానికి లేదా?
ఈసారి మా గ్రామంలో ఎస్సీ రిజర్వేషన్ ఇవ్వాలి.
అంబేద్కర్ యువజన సంఘం వైస్ ప్రెసిడెంట్ రమేష్.



**కొండాపూర్ ప్రజా జ్యోతి** ఎలక్షన్ కమిషన్ వివిధ శాఖల అధికారులకు మా యొక్క విన్నపం. స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడిచిన ఇంతవరకు ఎస్సీ మాల మాదిగ రిజర్వేషన్ ఎస్సీ సర్పంచి జాబితాలో ఇప్పటివరకు మాకు ఇలాంటి అవకాశం రాలేదు కనుక మా యొక్క మారుమూల గ్రామమైన గ్రామం గొల్లపల్లి మండల్ కొండాపూర్ జిల్లా సంగారెడ్డి తెలంగాణ అయినటువంటి గొల్లపల్లి గ్రామానికి ఎస్సీ సర్పంచ్ రాలేదు. కనుక తక్షణమే మా యొక్క గొల్లపల్లి గ్రామానికి ఎస్సీ రిజర్వేషన్ సర్పంచ్ గా రిజర్వేషన్ ఇవ్వవలసిందిగా ఎలక్షన్ కమిషన్ వివిధ శాఖ అధికారులను. కోరారు. అంబేద్కర్ యువజన సంఘం గొల్లపల్లి. వైస్ ప్రెసిడెంట్ రమేష్ విజ్ఞప్తి చేసారు.మా గ్రామం యందు దయ తలచి ఎలక్షన్ కమిషన్ వారు త్వరలో ఎస్సీ సర్పంచికి రిజర్వేషన్ ఇవ్వగలరని ఎలక్షన్ కమిషన్ వివిధ శాఖ వారిని మా యొక్క హృదయపూర్వక అందరి సమ్మతంతో కోరుతున్నామన్నారు.

# కొండగట్టు అంజన్న దర్శనం అమోఘం

జంబి మొక్కను నాటిన మాజీ డిప్యూటీ స్పీకర్
యం. పద్మ దేవేందర్ రెడ్డి.



**మెదక్ (ప్రజాజ్యోతి )** కరీంనగర్ లోని తీగలగుట్టపల్లి శ్రీ కోదండ రామాలయంలో సీతారామచంద్రస్వామిని మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం.పద్మ దేవేందర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మంగళవారం బిఆర్ఎస్ విభాగం మహిళ నేతలు, అనంతరం గ్రీన్ ఇండియా చాలెంజ్ లో భాగంగా రామాలయం గుడి ఆవరణంలో జమ్మి మొక్కను నాటారు. ఈ సందర్భంగా పద్మదేవేందర్ మాట్లాడుతూ తెలంగాణలో దసరా నాడు జమ్మి చెట్టును పూజించడం ఆచారం అని అన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు హిందూ సంస్కృతి, సంప్రదాయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న జమ్మిచెట్టును ప్రతి గుడి ఆవరణంలో నాటాలని ఈ సందర్భంగా కోరారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ మహిళా నేతలతో కలిసి ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందించారు.

## పోషక మాస ఉత్సవాలు.



**శివ్వంపేట ప్రజాజ్యోతి సెప్టెంబర్ 23:** మెదక్ జిల్లా మండల కేంద్రమైన శివ్వంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం పోషణ మాస ఉత్సవాలు జరిగాయి,ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్క మహిళ ఆరోగ్యంగా ఉండాలని అక్కడ వచ్చిన ప్రతి ఒక్క మహిళలకు హిమోగ్లోబిన్ పరీక్షలు చేయించడం జరిగింది,పోషణ లోపం ఉన్న పిల్లలని కూడా పరీక్షలు చేయించడం జరిగింది,ఈ కార్యక్రమంలో భాగంగా స్థానికంగా దొరికే 40 రకాల ఆకుకూరలను సేకరించి అక్కడ ప్రదర్శించి వాటిలో ఉన్న పోషక విలువల గురించి తెలియపరిచి ప్రతిరోజు మనం తీసుకునే ఆహారంలో సేంద్రియ పంటలతో పండించే వంటకాలను మాత్రమే తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటామని తెలియపరచడం జరిగింది.ఈ కార్యక్రమంలో శివ్వంపేట సూపర్వైజర్స్ సంతోష వసుమతి,స్థానిక డాక్టర్ సాయిసౌమ్య,అంగన్వాడీ టీచర్లు స్థానిక పాల్గొన్నారు.

## రైతులు వ్యవసాయం బోర్ మోటర్ స్టాటర్ డబ్బాల కాడ జరా జాగ్రత్త



**సిర్గాపూర్ సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కడ్పల్ గ్రామ శివారులోని రైతు బసిరెడ్డి గారి భద్ర రెడ్డి తన వ్యవసాయ భూమిలోని పంట పొలానికి బోర్ మోటర్ వెయ్యడానికి రోజు మాదిరిగా మంగళవారం నాడు వెళ్ళాడు స్టాటర్ డబ్బా (బాక్స్)లో విషపురితాలు (సర్పం) కుసుమ ఉంది. రైతు భద్ర రెడ్డి మాట్లాడుతూ...రైతులకు ముందస్తు జాగ్రత్తగా తెలిపిన విషయం ఏమిటంటా రైతులు తమ వ్యవసాయ పొలాలకు వెళ్తుంటారు ముందస్తుగా తమ బోర్ మోటర్ స్టాటర్ బాక్స్ పట్ల జాగ్రత్త ఉండాలని అన్నారు. ముందే వర్ష కాలం కాబట్టి మోటర్ బాక్స్ (డబ్బా)లల్లో విషపూరితాలు (సర్పలు) వెళ్లే అవకాశం ఉంటుంది కాబట్టి ముందస్తుగా స్టాటర్ బాక్స్ (డబ్బ)కు కట్టేతో లేత విద్యుత్ టెస్టర్ సహాయంతో బాక్స్ ను తెరవాలని, స్టాటర్ ను పరిశీలించి మోటర్ ను వెయ్యాలని అన్నారు. ఒకవేళ మనం పరిశీలించకుండా స్టాటర్ బాక్స్(డబ్బా) ను ఓపెన్ చేస్తే విషపూరితాలు కాటేసె అవకాశం ఉంటుందని కాబట్టి రైతులు జాగ్రత్త పడాలన్నారు. మోటర్ వేసే సమయంలో స్టాటర్ బాక్స్ ను పరిశీలించి వాడలని అన్నారు. కోవేళ పరిశీలించకుండా రైతులు మోటర్ స్టాటర్ బాక్స్ ను ఓపెన్ చేస్తే విషపూరితాలు (సర్పలు) కాటేసె అవకాశం ఉంటుందని, ప్రాణ పాయం జరిగే అవకాశం ఉంటుందని రైతు బసిరెడ్డి గారి భద్ర రెడ్డి రైతులకు హెచ్చరించారు.

# పేదల సంక్షేమ మే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

**గత ప్రభుత్వ హయాంలో కంటే రెట్టింపు సీఎంఆర్ఎఫ్ చెక్కులు**
**అధికారంలో లేకున్నా ప్రజాసేవనే నా లక్ష్యం**
**నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి**



**కొల్చారం (ప్రజాజ్యోతి), సెప్టెంబర్ 23 :** కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం... సీఎం రేవంత్ రెడ్డి పేదల విద్య, వైద్యానికి పెద్దపీట వేసి ప్రజా పాలన అందిస్తున్నాడని కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి స్పష్టం చేశారు. మండల కేంద్రమైన కొల్చారంతో పాటు రంగంపేటలో గ్రామాలలో మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా పలువురు బాధితులకు సుమారు మూడు లక్షల సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. అనంతరం ఆయన సొంత నిధులతో మాతృదేవోభవ పతకం కింద గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా గెలవకున్నా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తున్నానన్నారు. ఎన్నికల హామీలో ఊరు ఊరు తిరిగి ప్రజల సమస్యలు, కష్టాలు తెలుసుకున్నానని తెలిపారు. సీఎంఆర్ఎఫ్ పథకం, ఎల్ వో సి లు ఇప్పించడంలో పారదర్శకంగా, సులభతరంగా వ్యవహరిస్తున్నా మన్నారు. గత ప్రభుత్వం కంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో సులభతరంగా ఆరోగ్య సేవలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సావిత్రి రెడ్డి, తాజా మాజా వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి, రంగంపేట సొసైటీ డైరెక్టర్ ప్రవీణ్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహేశ్వర్ రెడ్డి, గజిని వెంకట్ గౌడ్, యెల్లు గారి శ్రీనివాస్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ మన్నె శీను, బండి సుజాత రమేష్, శేఖర్, గోవర్ధన్, విట్టల్ గౌడ్ అక్రమ్, శ్రీశైలం, పోతిరెడ్డిపల్లి శేఖర్ రెడ్డి, లంబాడి రూపుల, బండి మల్లేశ, పైతర భూమయ్య, కొమ్ముల రవీందర్ గౌడ్, వైద్య సిబ్బంది మజీదా బేగం, ఆశ వర్కర్లు కవిత, రాణి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఆదేశాలతో తాత్కాలికంగా రోడ్డుకు మరమ్మత్తులు.



**అల్లాదుర్గం సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పాడైపోయిన అల్లాదుర్గం ప్రధాన రహదారికి మంగళవారం తాత్కాలికంగా మరమ్మత్తులు చేపట్టారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాలతో ఆర్ అండ్ బి డిప్యూటీ ఇంజనీర్ ఆధ్వర్యంలో తాత్కాలికంగా జెసిబి లతో రోడ్డును తవ్వి తాత్కాలికంగా వరద నీరు రోడ్డుపైకి రాకుండా పైపులను వేసి మనమత్తు పనులు చేశారు. మండల కేంద్రానికి వెళ్లే రోడ్డు నీటి ప్రవాహంతో రాకపోకలు తరచు అంతరాయం ఏర్పడుతుందని స్థానిక కాంగ్రెస్ నాయకులుమంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే మనమత్తులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు తొలగించాలని మంత్రి ఆదేశించడంతో పనులు వేగవంతం అయ్యాయి.

# ఐకెపి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు



**మిరుదొడ్డి, సెప్టెంబర్ 23, ( ప్రజా జ్యోతి ) :** మిరుదొడ్డి మండల కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ వేడుకల్లో భాగంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ ఆటలు ఆడారు. బతుకమ్మ వేడుకల్లో తహసిల్దార్ శ్రీనివాసరెడ్డి , ఏపిఎం లక్ష్మీనరసమ్మ తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పర్యావరణానికి హాని కలిగించకుండా ప్రకృతి సిద్ధంగా లభించే పూలతో బతుకమ్మలను తయారు చేయాలని మహిళలకు సూచించారు. కెమికల్ తో తయారు చేసిన బతుకమ్మల ద్వారా నీటి కాలుష్యం ఏర్పడుతుందని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో మహిళలు బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకోవడానికి ఏర్పాట్లు చేయడం జరిగిందని వెల్లడించారు. మహిళలు పెద్ద సంఖ్యలో బతుకమ్మ ఆటలు ఆడడంతో నూతన ఒరవడి నెలకొంది. అనంతరం మహిళలు భక్తిశ్రద్ధలతో చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో సిసిలు వైకుంఠం, బాలరాజు, మనమ్మ, జ్యోతి, వరలక్ష్మి, ప్రభాకర్ , వీ ఓ ఏ లు తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రత లోపించిన దొంతి గ్రామవీధులు...



**శివ్వంపేట ప్రజాజ్యోతి సెప్టెంబర్ 23:** శివ్వంపేట మండలంలోని దొంతి గ్రామంలో గ్రామవిధుల గుండా మురుగునీటి కాలువలు పరిశుభ్రంగా లేక ప్రజలకు దుర్వాసన,దోమల బెడద తీవ్రంగా ఉందని స్థానిక ప్రజలు అసహనం వ్యక్తం చేశారు,ప్రస్తుతం వర్షాకాలం కావున దోమల బెడదెతో ప్రజలకు అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉన్నందున సంబంధిత అధికారులు స్పందించి మురుగునీటి కాలువలను శుభ్రం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## విజేత హై స్కూల్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**కల్హే ర్. ట.(ప్రజా జ్యోతి)..ఈ** నారాయణఖేడ్ పట్టణంలోని విజేత హై స్కూల్లో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో చిన్నారులతో కలిసి ఆనందంగా జరిపారు. విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మలు అలంకరించి పాటలతో కళకళలాడించారు. అనంతరం కమలపూర్ చెరువులో బతుకమ్మలను సంప్రదాయ పద్ధతిలో విసర్జించారు.

## గాయత్రి అవతారంలో అమ్మ దర్శనం

**పూజలు చేసిన కమిటీ అధ్యక్షుడు రాజిరెడ్డి దంపతులు**



**కొల్చారం (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 23:** శరన్నవరాత్రులను పురస్కరించుకొని రెండవ రోజు మంగళవారం నాడు గాయత్రి దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. మండల కేంద్రమైన కొల్చారంలోని శివాలయ ప్రాంగణంలో ప్రతిష్టించిన దుర్గామాత వద్ద కమిటీ అధ్యక్షులు గంగసాని వనిత రాజిరెడ్డి దంపతులు గ్రామ పురోహితులు కొళాచల శ్రీనివాస్ శర్మ వేద మంత్రముల మధ్య ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి నామస్మరణంతో ప్రాంగణమంతా మారు మ్రోగింది.శ్రీ దేవీ నవరాత్రుల కోశాధికారి.. జె.సంగమేశ్వర్ ప్ర. కార్యదర్శి.ముత్యం రఘు ఉపాధ్యక్షులు.. చౌరిగారి రాములు, పాంఢ్రే వెంకటేశం, అశోక్ గౌడ్. సహా కార్యదర్శి చెన్నయ్య, ఆంజనేయులు, చౌరిగారి సంతు, రాజేందర్ గౌడ్. సలహా దారులు. పట్లోరి నర్సిములు, నాగరాజు, ప్రశాంత్, శివకుమార్ గౌడ్, శ్రీధర్ గౌడ్, భాస్కర్, తమ్మలి సంతు, వై కృష్ణ, సిద్దిరాములు, అఖిల్, రామానుజం, మురళీదర్ పంతులు, సంతోష్, బొజ్జ వీరేశం తదితరులు ఉన్నారు.

# ఘనంగా జిల్లా ఎస్పీ జన్మదిన వేడుకలు

శుభాకాంక్షలు తెలిపిన జిల్లా యంత్రాంగం

**మెదక్ ప్రతినిధి (ప్రజాజ్యోతి) మెదక్ జిల్లా పోలీస్** కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు జన్మదిన వేడుకలను జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు ఎస్పీతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, సైబర్ క్రైమ్ డీఎస్పీ సుభాష్ చంద్ర బోస్, మెదక్ టౌన్ ఇన్స్పెక్టర్ మహేష్, మెదక్ రూరల్ ఇన్స్పెక్టర్ రాజశేఖరరెడ్డి, అల్లాదుర్గం సీఐ శ్రీమతి రేణుక రెడ్డి, డీసీఆర్ బి ఇన్స్పెక్టర్ మధుసూదన్ గౌడ్, ఆర్ఐలు రామకృష్ణ మరియు శైలేందర్, అలాగే డీపీఓ సిబ్బంది పాల్గొన్నారు. అధికారులు మరియు సిబ్బంది అందరూ ఎస్పీకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో ఇంకా విజయవంతంగా ముందుకు సాగాలని



ఆకాంక్షించారు. స్నేహపూర్వక వాతావరణంలో ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.

# ఖేడ్ ఎమ్మెల్యే, ఎంపీ చిత్ర పటానికి పాలాభిషేకం

**సిర్గాపూర్ సెప్టెంబర్ 23(ప్రజాజ్యోతి):**సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి,ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ గార్ల చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బంజారా నాయకులు ప్రజలు,సిర్గాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ అధ్యక్షులు తుకారం పవర్ మాట్లాడుతూ నారాయణఖేడ్ నియోజకవర్గంలో అత్యధిక జనాభా గల బంజారా సోదరులు ఆరాధ్య దైవంగా భావించే సేవాలాల్ మహారాజ్ మరియు భవాని మాత ఆలయం కోసం 2కోట్ల రూపాయలను నియోజకవర్గ శాసనసభ్యులు సంజీవరెడ్డి మరియు పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్, కృషితో బంజారా భవనం కోసం రెండు కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగింది. ఇట్టి మూలంగా సిర్గాపూర్ మండలంలోని బంజారా సోదరుల ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలుపుతూ మరి ఎమ్మెల్యే ఎంపీ గారికి పాలాభిషేకం




చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ రాజు, పరశురాం, విట్టల్ నాయక్, గోవర్ధన్ నాయక్ బొజ్జ నాయక్, సర్దార్ పండరి శంకర్, లక్ష్మణ్, రవి దేవిసింగ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# పేదలకు సీఎం సహాయనిధి వరం

**సిద్దిపేట, సెప్టెంబర్ 23, (ప్రజాజ్యోతి) :** ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరం లాంటిదని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ అన్నారు. మంగళవారం పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.33 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరోగ్యశ్రీ పథకం కింద పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి, పేదలకు మెరుగైన వైద్యం అందించేలా సీఎం రేవంత్ రెడ్డి చర్యలు తీసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ముద్దం లక్ష్మి, కలిముద్దీన్, ఆలకుంట మహేందర్, తప్పెట శంకర్, రాములు,



వహీద్ ఖాన్, వహాబ్, హర్షద్ బాబు, రజిని, సనా, అజ్మత్, సాయి ప్రతాప్, రాకేష్ తదితర నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిడుగు పాటుకు ఐదు గొర్రెలు మృతి

**నంగునూర్ సెప్టెంబర్ 23ప్రజా జ్యోతి** పిడుగు పాటుకు 5 మేకలు, 2 గొర్రె పొట్టేళ్లు మృతి చెందిన సంఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది బాధితుల వివరాల మేరకు...మండల పరిధిలో ని సంతోష్ నగర్ గ్రామానికి చెందిన ఇరిగదిండ్ల సాయిలు తనకు వున్నా మేకల, గొర్రెల మందను రోజు మాదిరిగానే మేత కోసం గ్రామ సమీపంలోని అడివి కి తీసుకెళ్ళాడు. సోమవారం



సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం రావడంతో 5 మేకలు, 2 గొర్రె పొట్టేల్లు ఒక చెట్టు కిందకు ఉండగా ఆ చెట్టు పై పిడుగు పడడంతో చెట్టు కింద ఉన్న 5 మేకలు, 2 గొర్రె పొట్టెల్లు అక్కడికక్కడే మృతి చెందాయి అని మేకల కాపరి సాయిలు చెప్పాడు. మేకలను కాస్తూ జీవనం కొనసాగిస్తున్న తన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.


## పెండింగ్ వేతనాలు ఇవ్వండి.. సారు




**రాయికోడ్ సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని పాంపాడ్ మిషన్ భగీరథ పంప్ హౌస్ కార్మికులకు గత 5 నెలలుగా జీతాలు లేక ఆర్థికంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.పలు మార్లు మిషన్ భగీరథ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా సరైన సమాధానం లేక మిషన్ భగీరథ కార్మికులు అల్లాడుతున్నారు.జీతాలు లేక కుటుంబాన్ని పోషించలేక అవస్థలు పడుతున్నారు. పెండింగ్ లో ఉన్న వేతనాలు ఇప్పించండి అని మిషన్ భగీరథ హైదారాబాద్ ఈసి కి వినతి పత్రాన్ని ఇచ్చారు.అందుకు వారు సానుకూలంగా స్పందించి 5 నెలల జీతాలు వచ్చేలా కృషి చేస్తానని వారికి తెలిపారు. వారితో నింగన్న, మల్లేష్, శేఖర్, సిద్ధు, సిద్దన్న, శ్రీనివాస్, రాజిరెడ్డి, సిద్దరెడ్డి తదితరులు ఉన్నారు.

## రెండో రోజు గాయత్రీదేవిగా అమ్మ దర్శనం

**తుఫాన్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 23** దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగా వైభవంగా జరుగుతున్నాయి. తూప్రాన్ మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో శ్రీ లలితా పరమేశ్వరి దేవి ఆలయంలో రెండో రోజు గాయిత్రి దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తున్నారు. మరోవైపు




గాయత్రి దేవి అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. ఇందులో భాగంగా ఆలయ వ్యవస్థాపకులు రవీంద్ర శర్మ మాట్లాడుతూ ముక్తా విద్రుమ హేమ నీల ధవళచ్ఛాయై ర్ముఖై స్త్రీక్షణైః" అని ఆ తల్లిని ప్రార్థిస్తే సమస్త కోరికలు తీరుతాయని, సకల మంత్రాలకు మూలమైన శక్తిగా, వేదమాతగా అలరారుతున్న శ్రీ గాయత్రీదేవి ముక్తా, విద్రుమ, హేమ, నీల, ధవళ వర్ణాలతో ప్రకాశిస్తూ, పంచముఖాలతో దర్శనమిస్తూ భక్తులను అనుగ్రహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పండితులు సాయిరాం శర్మ, రామకృష్ణ, శరత్, విష్ణువర్ధన్, హర్షవర్ధన్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన అధ్యక్షులకు సన్మానం

**చిన్నకోడూరు సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సిద్దిపేట



నియోజకవర్గం, చిన్నకోడూరు మండల అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన శ్రీకాంత్, రాజేందర్ లను కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలకు తప్పక గుర్తింపు ఉంటుందన్నారు. తమ పై నమ్మకముంచి బాధ్యతలను అప్పగించిన రాష్ట్ర,జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి వైస్ ప్రెసిడెంట్ మంద పాండు, నాయకులు కోనేటి కరుణాకర్, చిరంజీవి, గణేష్, సత్యనారాయణ, అజయ్, బాబు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# చేతి గోటి మీద అద్భుతంగా అతిచిన్న బతుకమ్మ

**రామకోటి రామరాజు కళకు అభినందనలు**

**తెలంగాణ ఆడపడుచులకు అంకితం ఇచ్చిన రామకోటి రామరాజు**





**రాయపోల్ సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి** బతుకమ్మ వేడుకల్లో ఒక్కొక్కరు ఒక్కొక్క విధంగా బతుకమ్మను తయారుచేసి వారి కళను ప్రదర్శిస్తారు. అదే విధంగా ఈరోజు చేతి గోటి మీద అతి చిన్న బతుకమ్మను చిత్రించి మంగళవారం నాడు ఆవిష్కరించి అందరిని అబ్బుర పరిచారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ కు చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారీ బతుకమ్మలు ఎన్నో చిత్రించానని ఈ సారి అతి చిన్న బతుకమ్మకు శ్రీకారం చుట్టానన్నాడు. ఈ బతుకమ్మకు బంగారం, వెండి వర్ణం గల పూసలను ఉపయోగించానన్నాడు. తెలంగాణ ఆడపడుచులకు అంకితం ఇస్తున్నానన్నాడు.

# జాతీయ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు జిల్లా క్రీడాకారుల ఎంపిక





**మిరుదొడ్డి, సెప్టెంబర్ 23, ( ప్రజా జ్యోతి ) :** ఈ నెల 12 నుంచి 14 వరకు జరిగిన రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ పోటీల్లో మెదక్ జిల్లా బాలికల జట్టు ప్రథమ స్థానం లో నిలిచిందని ఉమ్మడి మెదక్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గొట్టం బైరయ్య తెలిపారు. మంగళవారం మిరుదొడ్డి విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఈ పోటీల్లో జిల్లా జట్టు నుంచి అత్యుత్తమ ప్రతిభ కనబరచిన జిల్లా క్రీడాకారులు తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపిక కావడం జరుగుతుందన్నారు. బాలికల జట్టు నుంచి శ్రావణి, శరణ్య ఎంపికయ్యారని, బాలుర జట్టు నుంచి ఎం. కృష్ణ చైతన్య ఎంపిక కావడం జరిగింది అన్నారు. వీరు తమిళనాడు లోని డిండిగల్ కాలేజీ గ్రౌండ్ లో ఈ నెల 25-30 వరకు జరిగే లిజాతీయ 44 వ సబ్ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో తెలంగాణ రాష్ట్ర జట్టు తరఫున జిల్లా క్రీడాకారులు ప్రాతినిధ్యం వహించడం చాలా హర్షించదగ్గ విషయమన్నారు.

# ప్రభుత్వ ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి





**-జిల్లా వైద్యాధికారి డాక్టర్ ధనరాజ్**

**బెజ్జంకి సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వం ద్వారా అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ధనరాజ్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం రోజున "స్వస్థ నారి - సశక్త పరివార్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా మెగా వైద్య శిబిరంను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరాన్ని మండల వైద్యాధికారి డాక్టర్ ఎ.మాధురి, డాక్టర్ నసీమ్ పర్యవేక్షణలో, జనరల్ ఫిజీషియన్, చిన్న పిల్లలవైద్యులు, గైనకాలజీ, చర్మ వ్యాధి నిపుణులు, కంటి వైద్యులు, చెవి, గొంతు, ముక్కు, మానసికానికి సంబంధించిన ఎనిమిది విభాగాల వైద్య నిపుణులు



పాల్గొన్నారు. ప్రజలకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వైద్యాధికారి ధనరాజ్ శిబిరంను సందర్శించి, మాట్లాడుతూ మహిళల ఆరోగ్య రక్షణ కోసమే స్వస్థ నారి - సశక్త పరివార్ అభియాన్ కార్యక్రమం అని, కుటుంబం మొత్తం ఆరోగ్యంగా ఉండేలా చూడడమే కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని అన్నారు. నిత్యం ఆనారోగ్య సమస్యలు ఎదుర్కొనేవారికి వైద్య పరీక్షలు అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, మండలంలోని మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేదలకు వరం లాంటి సీఎం సహాయనిధి కాంగ్రెస్ నేతలు



**సిద్ధిపేట, సెప్టెంబర్ 23:** సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ, పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.33 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరం లాంటిది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరోగ్యశ్రీ పథకం కింద పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి, పేదలకు మెరుగైన వైద్యం అందించేలా సీఎం రేవంత్ రెడ్డి చర్యలు తీసుకున్నారు" అని అన్నారు. కార్యక్రమంలో ముద్దం లక్ష్మి, కలిముద్దీన్, ఆలకుంట మహేందర్, తప్పెట శంకర్, రాములు, వహీద్ ఖాన్, వహాబ్, హర్షద్ బాబు, రజిని, సనా, అజ్మత్, సాయి ప్రతాప్, రాకేష్ తదితర నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు ఉచితంగా నానో ఎరువులు అందించాలి

**తొగుట ఎఫ్.పీ.సీ చైర్మన్ జీడిపల్లి రాంరెడ్డి**

**డిల్లీలో నానో ఎరువుల అవగాహన సదస్సుకు**

**హాజరైన జీడిపల్లి రాంరెడ్డి**



**తొగుట సెప్టెంబరు 23 (ప్రజాజ్యోతి):** నానో ఎరువులు సత్ఫలితాలు ఇస్తున్న సందర్భంగా రైతులకు ఉచితంగా నానో ఎరువులు అందించాలని తొగుట ఎఫ్.పీ.సీ చైర్మన్ జీడిపల్లి రాంరెడ్డి విజ్ఞప్తి చేశారు. వ్యవసాయంలో డీఏపీ, యూరియా ఎరువులకు ప్రత్యామ్నాయంగా వస్తున్న నానో డీఏపీ, యూరియా, జింక్ తదితర ద్రవ పదార్థ ఎరువులపై ఫర్టిలైజర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని నేషనల్ అగ్రికల్చర్ సైన్స్ ఆకాష్ కాంప్లెక్స్ లో సోమవారం రాత్రి వరకు దేశంలోని ప్రముఖ వ్యవసాయ రంగ శాస్త్రవేత్తలు, సైంటిస్టులు నిర్వహించిన ఈ సదస్సుకు తెలంగాణ రాష్ట్రం నుండి ఇఫ్కో సంస్థ ఆధ్వర్యంలో తొగుట ఎఫ్.పీ.సీ చైర్మన్ జీడిపల్లి రాంరెడ్డి, ఖమ్మం జిల్లా బోనకల్ మండలంలోని కలకోటకు చెందిన ఆదర్శ రైతు దశరథరామయ్యలు హాజరయ్యారు. ఈసందర్భంగా జరిగిన చర్చలో జీడిపల్లి రాంరెడ్డి మాట్లాడుతూ యూరియా, డీఏపీలకు ప్రత్యామ్నాయంగా నానో ఉత్పత్తులు రావడంతో ఎంతో మేలు జరుగుతుందని, యూరియా కొరత ఉన్న సందర్భంగా నానో డీఏపీ, యూరియాతో సత్ఫలితాలు రావడం జరిగిందన్నారు. నానో డీఏపీ, యూరియా వినియోగంపై మెరుగైన పలితాల కోసం పరిశోధనలు చేయాలని, రైతులకు ఉచితంగా నానో ఎరువులను అందించాలని కోరడం జరిగిందన్నారు. డీఏపీ, యూరియా సబ్సిడీల మూలంగా కేంద్ర ప్రభుత్వం ఏటా కోటి 50 లక్షలు విదేశాలకు చెల్లించాల్సి వస్తుందని, నానో ఉత్పత్తులు వాడిన రైతులకు ప్రభుత్వం సహకారం అందించాలని కోరారు.

# దేవర స్వాతికి కీర్తిచక్ర పురస్కారం

**– గోల్డ్ మెడల్, స్వర్ణకంకణం తో సత్కారం**

**కొండపాక, సెప్టెంబర్ 23: ప్రజా జ్యోతి** యువ కవి, సాహితీరత్న అవార్డు గ్రహీత దేవర స్వాతి కీర్తిచక్ర పుష్కారం అందుకున్నారు. కొండపాక మండలం అంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన దేవర స్వాతి ఉన్నత విద్య అభ్యసిస్తూనే కవిగా రచనలు చేస్తూ తనదైన శైలిలో పురస్కారాలు అందుకుంటుంది. ఆదివారం హైదరాబాదులోని రవీంద్ర భారతి ఆడిటోరియంలో శ్రీ ఆర్యాణి సకల కళా వేదిక, గౌతమేశ్వర సాహితీ కళా సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పురస్కారాల ప్రధానంలో రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ డాక్టర్ వెన్నెల గద్దర్, సాహితీ సాంస్కృతిక సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ దూడపాక శ్రీధర్, డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్ ల చేతులమీదుగా దేవర స్వాతి కీర్తిచక్ర జాతీయస్థాయి పురస్కారం, స్వర్ణ కంకణం, గోల్డ్ మెడల్ అందుకున్నారు. అనంతరం స్వాతి రచించిన భారత మాతకు అభివందనం సంకలన పుస్తకం ఆవిష్కరించారు. విద్యార్థి దశలోనే అవార్డులు, పురస్కారాలు అందుకుంటున్న దేవర స్వాతిని సిద్దిపేట ప్రాంత కవులు, కళాకారులు ఆమె కుటుంబ సభ్యులు, స్నేహితులు అభినందించారు.



# కమిషన్ల కక్కుర్తి తోనే అప్పులు

**- కాళేశ్వరం విద్యుత్ బిల్లులు తడిసి మోపేడు**
**-పేదల సంక్షేమమే సర్కారు లక్ష్యం**
**-ఇసుక సమస్య పరిష్కారానికి కృషి**
**- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి**



సిద్దిపేట,సిద్దిపేట అర్బన్,సెప్టెంబర్ 23(ప్రజాజ్యోతి):- కమిషన్ల కక్కుర్తి కోసం గత రాష్ట్ర ప్రభుత్వం చేసిన పనుల మూలంగా రాష్ట్రం అప్పుల కుప్పయిందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ఆరోపించారు. పేద ప్రజల సంక్షేమాన్ని విస్మరించి అందిన కాడికి దండుకోవడమే లక్ష్యంగా ఇప్పటి ముబ్బడిగా ఖర్చులు చేసి ఎనిమిది లక్షల కోట్ల అప్పును మన నెత్తిన పెట్టారన్నారు. అభివృద్ధి అంటే బంగాళాలు కాదని, పేదల ఆర్థిక అభివృద్ధి అన్న విషయాన్ని గత సర్కారు మరిచిందన్నారు. మంగళవారం నాడు సిద్దిపేట పట్టణంలోని 37 వ వార్డు, అర్బన్ మండలంలోని ఎన్సాన్ పల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను జిల్లా కలెక్టర్ హైమావతి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ కాళేశ్వరం అతి గొప్ప ప్రాజెక్టు అంటూ తరచూ మాట్లాడుతున్న కేటీఆర్, బి ఆర్ ఎస్ నేతలు వాటి విద్యుత్ భారం ఎవరు భరించాలో... ఎంత విద్యుత్ వాడకం ఉంటుందో కనీసం వారికైనా తెలుసా అని ప్రశ్నించారు .గ్రావిటీ ద్వారా నీళ్లను తీసుకువచ్చేందుకు డిజైన్ చేసిన ప్రాజెక్టును కమిషన్ల కోసం రీడిజైన్ చేసి లక్ష కోట్ల రూపాయలు వృధా చేశారన్నారు. 12000 కోట్లతో సెక్రటేరియట్ నిర్మించాలని ఎందుకోసం అంత డబ్బు వెచ్చించారో ప్రతి ఒక్కరికి తెలుసన్నారు. కేసీఆర్ హయాంలో చేసిన పనులన్నీ కమిషన్ల కోసమేనని నిరుపేదలు బాగుపడిన సందర్భ మే లేదన్నారు. బి ఆర్ ఎస్ పాలన తుగ్లక్ పాలనను మరిపించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా పాలన కొనసాగిస్తూ వస్తుందన్నారు. పేదల అవసరాలు తీర్చడమే ప్రధాన అజెండాగా ముందుకు సాగుతున్నామన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ లంటూ ప్రచారం చేయడం తప్పితే నిరుపేద లబ్ధిదారులకు ఎక్కడ కూడా ఇచ్చిన పాపాన పోలేదన్నారు. కాంగ్రెస్ సర్కార్ సొంతింటి కలను సాకారం చేసే క్రమంలో ఇందిరమ్మ ఇండ్ల పేరుతో నియోజకవర్గానికి 3500 చొప్పున మంజూరు చేస్తే ఎంతోమంది ఇళ్ళు నిర్మించుకొని మురిసిపోతున్నారన్నారు. చిన్నచిన్న పనులు చేసుకునే వారందరికీ సొంతింటి కళను సాకారం చేసే దిశగా కాంగ్రెస్ పాలన సాగుతుందన్నారు. 17 లక్షల మందికి సొంతింటి కళను సాకారం చేయటమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని నిరుపేదలందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు .ప్రభుత్వం సూచించిన నిబంధనల మేరకు ఇంటిని నిర్మించుకుంటే విడతలవారీగా ఇంటి నిర్మాణం పూర్తయ్యే వరకు ఐదు లక్షల రూపాయలు లబ్ధిదారులు ఖాతాలో జమకానున్నాయన్నారు. ఇప్పటికే 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, పేదోడికి వైద్య సహాయం నిమిత్తం ఆరోగ్యశ్రీ పరిధి 10 లక్షలకు పెంపు, సన్న బియ్యం చౌకధర్ల దుకాణం ద్వారా పంపిణీ, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు సబ్సిడీపై గ్యాస్, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం సౌకర్యంతో ఇప్పటికే కాంగ్రెస్ సర్కార్ పేదల సర్కారుగా పేరు తెచ్చుకుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకునేవారికి ఇసుక సమస్య ఉందని తన దృష్టికి వచ్చిందని సిద్దిపేట ప్రాంత ప్రజలకు ఇసుక సమస్యను నివారించేందుకుగాను సాండ్ బజార్లు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు. విద్యా రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ప్రతి నియోజకవర్గంలో మోడల్ ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం చేపట్టబోతున్నట్లు తెలిపారు. పదివేల ఖాళీలను విద్యాశాఖలో ఇప్పటికే భర్తీ చేశామని, రాబోయే రోజుల్లోనూ పేదోడి సంక్షేమమే లక్ష్యంగా పాలన కొనసాగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన అనంతరం ఎన్సాన్పల్లి గ్రామంలో లబ్ధిదారులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్, పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ హరికృష్ణ, 37 వ వార్డు కౌన్సిలర్ బాలలక్ష్మి ఆనంద్, పట్టణ అధ్యక్షులు ఇమాముద్దీన్ ,నాయకులు బొమ్మల యాదగిరి ,అర్బన్ మండల అధ్యక్షుడు భిక్షపతి,నాయకులు బొమ్మల యాదగిరి, ముద్దం లక్ష్మి, తాడూరు శ్రీనివాస్ గౌడ్, గాడిపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ ఎం శీను, మార్క సతీష్ గౌడ్, దేవులపల్లి యాదగిరి,అలకుంట మహేందర్,పద్మ శ్రీ, సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాలం చెల్లిన తినుబండారాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

**– దుబ్బాకలో బేకరీకి రూ.2వేల జరిమానా**
**– మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్ వెల్లడి**




**దుబ్బాక సెప్టెంబర్ 23, ( ప్రజా జ్యోతి)** కాలం చెల్లిన తినుబండారాలను ఎవరైనా విక్రయిస్తే వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని దుబ్బాక మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్ హెచ్చరించారు. మంగళవారం రోజున దుబ్బాక పట్టణంలోని ఒక బేకరీలో అపరిశుభ్ర వాతావరణంలో నాణ్యతలేని తినుబండారాలను తయారు చేయడంతో పాటు వాటిల్లో గడువు ముగిసిన వస్తువులను వినియోగిస్తున్నందుకు దుబ్బాక పట్టణంలోని ఒక బేకరీకి రూ.2 వేల జరిమానా మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు మేనేజర్ శ్రీనివాస్ వేశారు. పట్టణంలోని ఒక బేకరీని మున్సిపల్ సిబ్బందితో ఆయన తనిఖీ చేసి, ఆహార పదార్థాల తయారీ గది, స్టోర్ రూమ్, బేకరీ ఐటమ్స్, ఇతర తినుబండారాలను పరిశీలించారు.అపరిశుభ్ర పరిసరాల్లో బేకరీ ఐటమ్స్ తయారు చేస్తున్న సిబ్బందిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.మరోసారి నాణ్యతలేని ఆహార పదార్థాలను విక్రయిస్తే, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట శానిటరీ ఇంచార్జ్ శ్రీకాంత్, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అధికారుల నిర్లక్ష్యం.. పొంచి ఉన్న ప్రమాదం



**హుస్నాబాద్, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):** అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామంలో విద్యుత్ స్తంభం, తీగలపై అడ్డగోలుగా పెరిగిన చెట్ల పొదలను సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో గ్రామస్తులు మండిపడ్డారు. విద్యుత్ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంతో క్షణక్షణం భయం గుప్పెట్లో జీవనం సాగిస్తున్నారు. మహిళలు, పిల్లలు, వృద్ధులు అటువైపు వెళ్లాలంటే భయంతో వణికి పోతున్నారు. అనుకోని ఏదైనా ప్రమాదం జరుగుతే ఎవరు బాధ్యత వహిస్తారని గ్రామస్తులు ప్రశ్నించారు. అధికారులు తక్షణమే స్పందించి చెట్లపొదలను తొలగించాలని కోరారు. విధులలో నిర్లక్ష్యం వహిస్తున్న సిబ్బందిపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు



**హుస్నాబాద్, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):** నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని 11వ వార్డు గాంధీ చౌరస్తాలో ప్రతిష్టించిన దుర్గ అమ్మవారికి వార్డు ప్రజలు, భక్తులు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి పూజలో భాగంగా మహిళలు మంగళ హారతులు పట్టారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. పూజా కార్యక్రమంలో వార్డు మహిళలు గాంధీ చౌక్ కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

# రోడ్డు మరమ్మత్తులు చేయించిన మాజీ సర్పంచ్





**బెజ్జంకి సెప్టెంబర్ 23(ప్రజాజ్యోతి):** తన స్వంత డబ్బులతో బెజ్జంకి మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య రోడ్డు మరమ్మత్తులు చేయించారు. గతంలో కురిసిన వర్షాలకు మండల కేంద్రంలోని ప్రధాన రోడ్డు గుంతలు పడి, వాహనదారులకు, ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని, సమస్యను గ్రహించిన మాజీ సర్పంచ్ సిమెంట్ కాంక్రీట్ తో గుంతలు పూడ్చి మరమ్మతులు చేయించారు. అలాగే బతుకమ్మ, దసరా పండుగ పర్వదినాల సందర్భంగా బస్టాండ్ చౌరస్తా లోని అంబేద్కర్ కూడలి వద్ద గల డివైడర్ కు రంగులు వేయించి, ముగ్గులు వేయించారు. మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య సేవా కార్యక్రమాల పట్ల పలువురు స్థానిక ప్రజలు అభినందనలు తెలిపారు.

# అంగరంగ వైభవంగా కొనసాగుతున్న దేవి ఉత్సవాలు

**– అమ్మవారిని దర్శించుకున్న భక్తులు**

**దుబ్బాక సెప్టెంబర్ ,23 (ప్రజా జ్యోతి)** దుబ్బాక మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భాగంగా రెండవ రోజున అమ్మవారికి యూత్ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.– మెదక్ ఎంపీ రఘునందన్ ఇంట్లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు దుబ్బాక పట్టణంలోని మెదక్ ఎంపీ రఘునందన్ రావు స్వగృహంలో మంగళవారం రోజున శరన్నవరాత్రి ఉత్సవాలు క్షేత్ర నిర్వాహకులు రాచమల్లు సంతోష్ గౌడ్ నేతృత్వంలో శాస్త్రోక్తకంగా వైభవంగా జరిగాయి. మొదటగా కలశ స్థాపనతో ఉత్సవాలకు అంకురపున చేశారు. ఉత్సవాల సందర్భంగా శతుషష్టి, ఉపచార పూజ , మంగళహారతి , నవావరణ హోవనము తో పూజలు ప్రారంభించినట్లు వారు తెలిపారు. విజయ దుర్గ మాత దీక్ష తీసుకునేవారు కంకణ ధరలతో అమ్మవారి మాలలను రాచమల్లు సంతోష్ గౌడ్ , గాజుల భాస్కర్ ధరించారు.



అనంతరం దుబ్బాక బిజెపి నాయకులు పూజలో పాల్గొని తీర్థప్రసాదలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు కిష్టమ్మ గారి సుభాష్ రెడ్డి , ఎస్ ఎన్ చారి, కిష్టమ్మ గారి రమేష్ రెడ్డి, ఆకుల నరేష్ , సుంకోజ్ ప్రవీణ్ కుమార్ , ఎన్ వై గిరి, పెద్ది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# భారత ప్రధాన న్యాయమూర్తి పై అనుచిత వ్యాఖ్యలేలా...?

**–కించపరిచిన న్యాయవాదుల లైసెన్స్ రద్దు చేయాలి**




**సిద్దిపేట, సెప్టెంబర్ 23(ప్రజాజ్యోతి)బీ–** భారత ప్రధాన న్యాయమూర్తిని కించపరిచేలా వ్యవవరించిన న్యాయవాదుల లైసెన్స్ రద్దు చేయాలని సిద్దిపేట బార్ అసోసియేషన్, ఎస్సి, ఎస్టీ అడ్వొకేట్స్ అసోసియేషన్, హై కోర్టు అడ్వకేట్స్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం నాడు తెలంగాణ హైకోర్టు బార్ కౌన్సిల్ చైర్మన్ నరసింహ రెడ్డికి భారత ప్రధాన న్యాయమూర్తిపై అనుచిత వ్యాఖ్యలు చేసి అవమానించిన సిద్దిపేట బార్ అసోసియేషన్ న్యాయవాదులు పొద్దుటూరి శ్రీకాంత్, ఎం. మురళి మోహన్ రావులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ సదరు న్యాయవాదులు కుల అహంకారంతో ఇష్టారీతిన వ్యవరిస్తున్నారని, వీరిని చూస్తే కనకపు సింహాసనమున పద్యం గుర్తుకు వస్తుందన్నారు. శునకం కుర్చీలో కూర్చోగానే అతి తెలివి మాటలు మాట్లాడం దాని అలవాటు అని, అసభ్య పదజాలంతో భారత ప్రధాన న్యాయమూర్తిని కుల మతోన్మాదంతో కించపరుస్తూ దూషించారని, ఇదేమిటని అడిగిన న్యాయవాదులపై అహంకారపూరీత దొరణితో వ్యవరించారని , ఈ వ్యవహారం పై పిర్యాదు చేయగా సిద్దిపేట పోలీస్ స్టేషన్ నందు వారిపై కేసు నమోదయ్యిందన్నారు., వారి యొక్క ఎన్రోల్మెంట్ సర్టిఫికెట్స్ రద్దు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హైకోర్టు నందు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వర్ రావు ను, అడిషినల్ అడ్వకేట్ జనరల్ తెరా రజినీకాంత్ ను కలిసి విజప్తి చేశామన్నారు. ఇట్టి పిర్యాదుపై బార్ కౌన్సిల్ చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్ట్ అడ్వకేట్స్ కొమ్ము ప్రవీణ్ కుమార్, పోలె విష్ణు, చందులాపురం భూపతి, సిద్దిపేట న్యాయవాదులు ఎ. బాపురావు, కర్రోళ్ల రవిబాబు,యాదగిరి, పల్లెటూరి ప్రసాద్, బత్తుల రాజు, పత్రి ప్రకాశ్, పర్వతం రాములు, జేరిపోతుల యాదగిరి, బైరి ప్రవీణ్, రాగుల బాబు, ఎర్ర సాగర్,బాల్ రాజ్, అశోక్, శంకర్, ఎల్లం, ప్రవీణ్, పుణేందర్, యెలా బాలరాజు, శ్రీనివాస్, దుబ్బ రాజశేఖర్, శ్రీనివాస్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# శ్రీ మంగళ గౌరీదేవి అవతారంలో అమ్మవారి దర్శనం

–అమ్మవారి పూజలో పాల్గొన్న శ్రీ సుమన్యు



**మర్కూక్ సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి )** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.రెండవ రోజు మంగళవారం కార్తీక్ శర్మ రమ్య దంపతుల కుమారుడు శ్రీ సుమన్యు అమ్మవారి పూజలో పాల్గొని ఘనంగా పూజలు నిర్వహించారు.అనంతరం శ్రీ మంగళ గౌరీదేవి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు భక్తులకు తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం శరావళి మాత ఉత్సవ సేవా సమితి వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రత్యేకంగా 2.5గ్రాముల బంగారం ముక్కుపుడక టోకెన్ పెట్టడం జరిగిందని,301రూపాయలతో టోకెన్ తీసుకొని భక్తులు వారి అదృష్టాన్ని,అమ్మవారి కృపా కటక్షాన్ని పొందగలరని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,శరావళి మాత ఉత్సవ సేవా సమితి సభ్యులు,గ్రామ ప్రజలు,అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఆధ్వర్యంలో పట్టణ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లలో తనిఖీలు




**హుస్నాబాద్, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణంలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ ఆధ్వర్యంలో బేకరీలు, హోటల్ లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లలో తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీలలో కుళ్లిపోయిన ఆహార పదార్థాలు, సింగిల్ యూస్ ప్లాస్టిక్, పరిశుభ్రత పాటించని వాటికి దాదాపు 51 వేల జరిమానా విధించడం జరిగింది. ఈ తనిఖీలలో ఇన్స్పెక్టర్ బాల ఎల్లం, పర్యావరణ అధికారి రవికుమార్, బిల్ కలెక్టర్ సతీష్, జవాన్ లు సారయ్య మున్సిపల్ సిబ్బంది శేఖర్, వనాకర్, సాగర్ పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో వ్యవహరించాలి

-హోంగార్డ్స్ సంక్షేమం కోసం చర్యలు
-హోంగార్డు సిబ్బందితో దర్బార్
-ప్రతి మూడు నెలలకు ఒకసారి దర్బార్
పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ



**సిద్దిపేట , సెప్టెంబర్ 23, (ప్రజాజ్యోతి) :**యూనిఫామ్ వేసుకున్న ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో వ్యవహరించాలని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ సూచించారు. మంగళవారం జిల్లా కమిషనర్ కార్యాలయంలో జిల్లాలోని హోంగార్డు సిబ్బందికి దర్బార్ నిర్వహించి క్షేత్రస్థాయిలో ఉన్న వారి సమస్యలు అడిగి తెలుసుకున్న సిపి , హోంగార్డ్స్ పోలీస్ శాఖలో అంతర్గత భాగమని, వారు చేసే సేవలు అమూల్యమని అభినందించారు. విధులకు చెప్పకుండా గైర్హాజర్ కాకూడదని హెచ్చరించారు. సర్వీస్ నియమాలకు తెలిపారు. హోంగార్డుల పిల్లలకు జిల్లాలోని ప్రైవేట్ స్కూల్స్‌లో యాభై శాతం ఫీజు కన్సెషన్ కల్పించామని తెలిపారు. త్వరలో రేనికోట్స్, ఉలన్ జర్కిన్స్ అందజేస్తామని పేర్కొన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి దర్బార్ నిర్వహించి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రతిరోజూ వాకింగ్, రన్నింగ్, స్విమ్మింగ్, యోగా, మెడిటేషన్ చేయాలని సూచించారు. మత్తు పదార్థాలు, గంజాయి, ఆల్కహాల్, ఆన్లైన్ గేమ్స్, బెట్టింగ్ వంటి వాటికి బానిసలు కాకూడదని హెచ్చరించారు. వచ్చే జీతంలో కొంత భాగం భవిష్యత్తు అవసరాల కోసం పొదుపు చేయాలని సూచించారు. మోటార్ సైకిల్ నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరి అని తెలిపారు. కారు నడిపేటప్పుడు సీట్‌బెల్ట్ వాడాలని సూచించారు. ప్రజలతో మర్యాదగా మాట్లాడాలని, సివిల్ వివాదాలలో తలదూర్చవద్దని సూచించారు. హోంగార్డ్స్ సమస్యలు ఏవైనా ఉంటే ఏఆర్ అడిషనల్ డీసీపీ, రిజర్వ్ ఇన్స్పెక్టర్, ఆర్ఎస్ఐ లేదా కమిషనర్ కార్యాలయంలో నేరుగా తెలపవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ కుశాల్కర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కార్తీక్, ఆర్ఎస్ఐ బాలకృష్ణ, హోంగార్డ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నరేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, జిల్లాలోని హోంగార్డు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అగాపే ట్రస్ట్ నిరుపేద కుటుంబానికి అండగా నిలిచింది.



**దౌల్తాబాద్ సెప్టెంబర్ 23:** ప్రజా జ్యోతి అగాపే ట్రస్ట్ నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిందని నర రాజేందర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని దొమ్మాట గ్రామానికి చెందిన మంగలి దశరథం మరణించగా ఆ కుటుంబానికి అగాపే ట్రస్టు అండగా నిలిచి 20వేల రూపాయల ఆర్థిక సాయం కుటుంబ సభ్యులకు అందజేశామన్నారు . మృతునికి ముగ్గురు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు. కుటుంబ యజమాని చనిపోవడంతో భార్య పిల్లలు బోరున విలపిస్తున్నారు. నిరుపేద కుటుంబం కావడంతో అగాపే ట్రస్ట్ నుండి 20వేల రూపాయలు సహకారం అందించడం జరిగిందన్నారు. నిరుపేద కుటుంబాలను గుర్తించి వారికి అండగా ఎల్లవేళలా అగాపే ట్రస్ట్ ఉంటుంది అని నర్ర రాజేందర్ తెలియజేశారు .ఈ కార్యక్రమంలో దొమ్మాట నర నవీన్ కుమార్, రాగి ప్రభు, ముత్యంపేట నరేష్ , శ్రీనివాస్ , కొమ్ము రాజు, సల్ల స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# దర్గా కూల్చివేత పట్ల మైనారిటీల నిరసన

ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలని డిమాండ్
-బీఆర్ఎస్ నాయకులు వజీరుద్దీన్, అబ్దుల్ మొయిజ్



**సిద్దిపేట ,సెప్టెంబర్ 23(ప్రజాజ్యోతి):–** కొడంగల్ పట్టణం లో రోడ్డు విస్తరణలో ఖబ్రస్తాన్లు , ఒక దర్గా ను కూల్చివేయడాన్ని నిరసిస్తూ సిద్దిపేట మైనార్టీలు ఎక్బాల్ మీనార్ వద్ద ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాధారణ ఎన్నికల సమయంలో అదే దర్గా లో నామినేషన్ పత్రాలతో ప్రార్థన చేసి ప్రభుత్వం ఏర్పడ్డాక కూల్చివేయడం దారుణమని మైనారిటీ లకు ఇచ్చిన హామీలు తుంగ లో తొక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని బి ఆర్ ఎస్ నాయకులు వజీరొద్దీన్, అబ్దుల్ మొయిజ్ లు మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ మైనారిటీ లకు అర చేతిలో స్వర్గం చూపెట్టిందని, కాంగ్రెస్ మేనిఫెస్టో లో 4000 వేల రూపాయల బడ్జెట్ కేటాయిస్తామని చెప్పిన కాంగ్రెస్ ఇప్పటివరకు ఎందుకు కేటాయించలేదని, మైనారిటీ లకు మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదన్నారు. కెసిఆర్ హయం లో డిప్యూటీ సీఎం తో పాటు రెండవ దఫా హోమ్ మినిస్టర్ పదవి కూడా ఇచ్చారని గుర్తు చేశారు. రాజీవ్ యువ వికాస్ పథకం ఇప్పటి వరకు అమలు చేయలేదని తెలిపారు, వాక్ఫ్ బోర్డు కు జ్యుడిషియల్ పవర్స్ ఇస్తా అన్న హామీ ఏమైందని, కబ్జా లో ఉన్న వాక్ఫ్ ల్యాండ్ ను కూడా బయటకు తీస్తామన్నా హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. కెసిఆర్ ముస్లిం అమ్మాయిల పెళ్లి కోసం షాదీ ముబారక్ పథకం ద్వారా లక్ష రూపాయలు ఇచ్చారని, కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష తో పాటు మరో తులం ఏమైందన్నారు. ఎప్పుడు చూసినా హరీష్ రావు పై పడి ఏడ్వేసిద్దిపేట కాంగ్రెస్ నాయకులు సిద్దిపేట కోసం ఏం చేశారో చెప్పాలన్నారు. ప్రజల కోసం పాటుపడుతున్న బి ఆర్ ఎస్ పార్టీని విమర్శించడం మాని. కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీ లకు ఇచ్చిన హామీలను నెరవేర్చలని డిమాండ్ చేశారు. సిద్దిపేట నాయకులు హరీశ్ రావు పై, సిద్దిపేట అభివృద్ధి పై చేస్తున్న విమర్శలు మాని సిద్దిపేట మైనారిటీ సమాజం అభివృద్ధి కోసం పాటుపడాలన్నారు. ఇట్టి కార్యక్రమం లో కో ఆప్షన్ సయ్యద్, బిఆర్ఎస్ నాయకులు జావీద్, ఆదాబ్ మొయిజ్,అహ్మద్,అయాన్ షాహిద్, ఫరీద్, మొయిన్,అయూబ్,అతీక్, గోరెమియా,సోహైల్, వాహెద్, జలీల్, అఫ్సర్, ఆరిఫ్ తదితరులు ఉన్నారు.

# తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను మరచిపోతున్న నేటి కాలంలో వాటిని గుర్తు చేసుకుంటూ నేటి తరానికి అందించాల్సిన బాధ్యత,



**రాయపోల్ సెప్టెంబర్23 ప్రజా జ్యోతి** కర్తవ్యంగా భావిస్తూ ప్రాచీన సంప్రదాయం జానపద సాహిత్యాన్ని పరిరక్షించుకోవడం మన బాధ్యత.మంగళవారం రాయపోల్ మండలంలో మూడవ రోజు ముద్దపప్పు బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ప్రపంచంలో పూలను పూజించే సాంప్రదాయం ఎక్కడా లేదు. కేవలం తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతుంది. ఏ దేవుడిని కలవాలన్న పువ్వులను ఉపయోగించి పూజలు చేస్తారు.కానీ పూలనే పూజిస్తూ తొమ్మిది రోజులు మహిళలు బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించే సాంప్రదాయం తెలంగాణ రాష్ట్రంలోనే ఉంది. తెలంగాణ ఆడబిడ్డలు ఘనంగా జరుపుకునే బతుకమ్మ పండుగ సంబరాలు గ్రామాలలో కొనసాగుతున్నాయి. ప్రతిరోజు ప్రత్యేక పేరుతో బతుకమ్మను మహిళలు ఎంతో ప్రతిష్టాత్మకంగా బతుకమ్మను పూజిస్తారు. మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ, రెండో రోజు అటుకుల బతుకమ్మ, మూడవరోజు ముద్ద పప్పు బతుకమ్మ, నాలుగవ రోజు నాన్న బియ్యం బతుకమ్మ, ఐదో రోజు అట్ల బతుకమ్మ, ఆరవ రోజు ఎనిమిదవ రోజు వెన్న ముద్దుల బతుకమ్మ, తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మ వరకు బతుకమ్మ సంబరాలను కుటుంబ బతుకమ్మను తంగేడు, గునుగు, చామంతి పూలతోపాటు తీరొక్క పూవులతో బతుకమ్మ తయారుచేసి కోలాటాలతో బతుకమ్మ ఆటపాటలతో మహిళలు సందడి చేశారు. బతుకమ్మ సంబరాల్లో భాగంగా తీరొక్క పూవోలే తీసుకువచ్చి రంగురంగుల బతుకమ్మలను అందంగా పేర్చి తయారు చేశారు. బతుకమ్మలను గౌరీ మాతగా పూజిస్తూ బతుకమ్మ ఆట పూర్తయిన తర్వాత మహిళలతో పాటు కుటుంబ సభ్యులు అందరూ కలిసి గ్రామాలలోని చెరువులో నిమజ్జనం చేస్తారు.

# ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు



సిద్దిపేట , సెప్టెంబర్ 23, (ప్రజాజ్యోతి): రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తున్నట్లు ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. సిద్దిపేట ట్రాఫిక్ పోలీసులు గత కొన్ని రోజుల క్రితం పట్టణంలోని నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, ఇతర ప్రధాన రహదారులు మరియు రాజీవ్ రహదారిపై వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో యాభై మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా బ్రీత్ అనలైజర్ పరీక్షల్లో తేలింది. తదుపరి, వారిని సిద్దిపేట మొదటి అడిషనల్ జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కుమారి వి. తరణి గారి ముందు హాజరుపరచగా, విచారణ అనంతరం మొత్తం ముప్పయి ఎనిమిది వేలు జరిమానా విధించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని,రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తున్నామని తెలిపారు.

# హుస్నాబాద్ డివిజన్ పెండింగ్ కేసులపై సమీక్ష సమావేశం

కేసు నమోదైన వెంటనే నిందితులను అరెస్టు చేయాలి
లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా డిస్పోజల్ చేయాలి
రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి
ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి, సమస్యను పరిష్కరించాలి
సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ



**హుస్నాబాద్, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ డివిజన్ పోలీస్ అధికారులతో మంగళవారం సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ కమిషనర్ కార్యాలయంలో పెండింగ్ ఉన్న కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. 2024, 2025 అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులలో గ్రేవ్, నాను గ్రేవ్ కేసుల గురించి ఏసిపి సదానందం, సీఐ శ్రీనివాస్ ఎస్ఐ లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసు నమోదైన వెంటనే నిందితులను అరెస్టు చేయాలని నిందితులను అరెస్టు చేసే విషయంలో ఎలాంటి జాప్యం ఉండకూడదన్నారు. లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యను పరిష్కరించాలన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఎన్ఫోర్స్మెంట్ విధులు నిర్వహించాలని లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, 2024 సంవత్సరంలో పెండింగ్ ఉన్న కేసులలో అన్ని కోణాలుల్లో పరిశోధన చేసి కేసులు ఫైనల్ చేయాలని సూచించారు. దొంగతనాల నివారణ గురించి ప్రత్యేక చర్యలు చేపట్టాలని రాత్రి సమయాలలో బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ అధికారులు సిబ్బంది నిరంతరంగా విధులు నిర్వహించాలన్నారు. డయల్ 100 కాల్ రావాలి వెంటనే రెస్పాండ్ అయి స్వర్థమైనంత త్వరగా సంఘటన స్థలానికి వెళ్లి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. డయల్ 100 కాల్స్ పై అలసత్వం వహించవద్దన్నారు. నాన్ బేలబుల్ వారెంట్ సాధ్యమైనంత త్వరగా ఎగ్జిక్యూట్ చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల గురించి రోడ్ సేఫ్టీ కమిటీ, సంబంధిత డిపార్ట్మెంట్ అధికారులతో రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను సందర్శించి నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్ ఉన్న దరఖాస్తులను విచారణ చేసి త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం విజబుల్ పోలీస్ సింగ్ విధులు నిర్వహించాలని యంఓ అపెండర్స్, సస్పెక్ట్స్, కేడీలు, డీసీలు, రౌడీలు, పై నిఘా ఉంచి వారి యొక్క కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. సీసీటీఎన్ఎస్ లో ఎఫ్ఐఆర్, సిడిఎఫ్, పార్ట్ వన్, పార్ట్ టూ, రిమాండ్ డైరీ, చార్జిషీట్ సీసీ నెంబర్ డాటాను ఏరోజు కారోజు ఎంట్రీ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ కుశాల్కర్, హుస్నాబాద్ ఏసీపి సదానందం, హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, చేర్యాల సిఐ శ్రీను, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, హుస్నాబాద్ డివిజన్ ఎస్ఐలు లక్ష్మారెడ్డి, అభిలాష్, రాజు, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# గుడి చైర్మన్‌ను తొలగించాలి

అక్రమంగా ?200 కోట్ల భూమి రిజిస్ట్రేషన్
ఆరోపిస్తున్న దేవస్థాన ఆస్తుల పరిరక్షణ సమితి సభ్యులు



**సిద్దిపేట, సెప్టెంబర్ 23, (ప్రజాజ్యోతి):** చట్టవిరుద్ధంగా నియమితులైన ధర్మకర్త, చైర్మన్‌ను తొలగించాలని కోరుతూ సిద్దిపేట పట్టణంలోని మోహిన్ పురా వీధిలో ఉన్న శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం ఆస్తుల పరిరక్షణ సమితి సభ్యులు మంగళవారం రాష్ట్ర ముఖ్యకార్యదర్శి, దేవాదాయ శాఖ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దేవాలయం 1974-75లో స్థానిక భక్తులు ప్రభుత్వ భూమిలో నిర్మించారని సమితి సభ్యులు తెలిపారు. గుడి ప్రతిష్ఠలు శ్రీశ్రీశ్రీ పెద్ద జియ్యంగారి ఆశీర్వాదంతో జరిగాయని వివరించారు. అయితే గుడి నిర్మాణంలో ఎలాంటి పాత్ర లేని టి. వెంకటనర్సయ్య 1981లో అనువంశిక ధర్మకర్త, వ్యవస్థాపక చైర్మన్‌గా తప్పుడు సమాచారం ద్వారా నియమితులయ్యారని ఆరోపించారు. కేవలం 1 ఎకరం మాత్రమే రిజిస్ట్రేషన్ చేయబడిందని, మిగతా భూమి రిజిస్ట్రేషన్ చేయకపోవడం అనుమానాలకు తావిస్తోందని సమితి సభ్యులు తెలిపారు. దాదాపు ?200 కోట్ల విలువైన దేవస్థాన భూమి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయబడిందని ఆరోపించారు. దేవాదాయ శాఖ చట్టంలోని సెక్షన్ 28 ప్రకారం విచారణ జరిపి, దేవాలయ ఆదాయాన్ని అనధికారికంగా వినియోగించిన వారికి జవాబుదారీ తేల్చాలని కోరారు. దేవస్థాన ఆస్తుల పరిరక్షణ సమితి తరపున ఉడత మల్లేశంకు యాదవ్, జిల్లా శ్రీనివాస్, కొమ్మ శేఖర్, గంప వేణుగోపాల్ తదితరులు స్వయంగా ఫిర్యాదు చేశారు.

# జాతీయస్థాయిలో సుమన్ సత్తా



**సిద్దిపేటరూరల్ , సెప్టెంబర్ 23, (ప్రజాజ్యోతి):** వృత్తి రీత్యా తెలుగు ఉపాధ్యాయుడైన గూడెపు సుమన్ జాతీయ స్థాయిలో తన ప్రతిభతో అరుదైన గుర్తింపు పొందాడు. సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట మండలం గుర్రాలగొంది గ్రామానికి చెందిన గూడెపు సుమన్ ప్రస్తుతం మెదక్ జిల్లా రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం జిల్లా పరిషత్ హైస్కూల్లో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. అస్సాం రాష్ట్రం గౌహతిలోని సాంస్కృతిక వారసత్వ పరిరక్షణలో సుమన్ ప్రత్యేక ప్రదర్శనతో అందరి మన్ననలు పొందాడు . ఈ సిసీఆర్టీ వర్క్‌షాప్‌లో 12 రాష్ట్రాల నుంచి ఎంపికైన 72 మంది ఉపాధ్యాయులు పదిరోజులపాటు శిక్షణ పొందగా , సుమన్ ప్రదర్శించిన తెలంగాణ చరిత్ర, జానపద కళలు, పోరాట పటిమ విశేషంగా మెప్పించాయి.

# ఆయుర్వేదం ఒక జీవన విధానం

-ఘనంగా జాతీయ ఆయుర్వేద దినోత్సవం
-హాజరైన జిల్లా కలెక్టర్



**సిద్దిపేట, సెప్టెంబర్ 23, (ప్రజాజ్యోతి) :** ఆయుర్వేదం ఒక వైద్య విధానం మాత్రమే కాదు, జీవన విధానమని జిల్లా కలెక్టర్ కే. హైమావతి అన్నారు. మంగళవారం జాతీయ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా సిద్దిపేట పట్టణంలోని నర్సాపూర్ రెండవ వార్డు లో ని ఎంపీపీ స్కూల్లో ఆయుష్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ కే. హైమావతి శిబిరంలో ఏర్పాటు చేసిన వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేల సంవత్సరాలుగా భారతీయుల జీవితాల్లో ఆయుర్వేదం భాగమైందని గుర్తుచేశారు. సూర్యుని శక్తి, సహజసిద్ధమైన మొక్కల నుండి తీసుకునే పదార్థాలతో తయారయ్యే మందులు సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా వ్యాధిని నయం చేస్తాయని తెలిపారు. ప్రతి అల్లోపతి మందులకు బదులు ఆయుర్వేద మందులను వాడాలని సూచించారు. మితాహారం, తక్కువ మసాలాలు తీసుకోవడం వలన రోగాలు దరిచేరవని చెప్పారు. ఏదైనా అనారోగ్య సమస్య ఉంటే ఆయుర్వేద వైద్యుల సలహా తీసుకుని మందులు వాడాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు మూడు వందల మంది పరీక్షలు చేయించుకుని మందులు పొందారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట మున్సిపల్ చైర్పర్సన్ మంజులా రాజనర్సు,ఆయుర్వేద వైద్యం జిల్లా ఇంచార్జి డాక్టర్ ఉమాదేవి ఆయుర్వేద వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణకు పెద్దపీట

-సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
-అపరిచితుల మాటలు నమ్మకూడదు




**సిద్దిపేట, సెప్టెంబర్ 23, (ప్రజాజ్యోతి):** సోషల్ మీడియాకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని, అపరిచితుల మాటలు నమ్మకూడదని సిద్దిపేట షీటీమ్ బృందం ఏఎస్ఐ కిషన్ తెలిపారు. మంగళవారం చెన్నై షాపింగ్ మాల్‌లో పనిచేస్తున్న మహిళా సిబ్బందికి మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, సైబర్ నేరాల నివారణ, సామాజిక రుగ్మతలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒంటరిగా వెళ్తున్నప్పుడు బంగారు ఆభరణాలు ధరించడం దొంగతనానికి అవకాశం ఇస్తుంది కాబట్టి జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎవరు మహిళలను వేధించినా, అవహేళన చేసినా వెంటనే డయల్ 100 కు ఫోన్ చేయాలని సూచించారు. సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 కు కూడా సమాచారం అందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమములో మహిళ కానిస్టేబుల్ మమత, రజని, కానిస్టేబుళ్లు లక్ష్మీనారాయణ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజ్ఞాపూర్ ఊర చెరువు సమస్య పరిష్కారం కోసం అన్ని పార్టీలు ఏకమై పోరాటానికి సిద్ధం కావాలి

ప్రజ్ఞాపూర్ బిజెపి యువ నాయకుడు సల్ల శ్రీనివాస్



**గజ్వేల్ సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)** ప్రజ్ఞాపూర్ ఊర చెరువు కాలువ సమస్య పరిష్కారానికి అన్ని పార్టీలు కలిసి పోరాటానికి సిద్ధం కావాలని ప్రజ్ఞాపూర్ బీజేపీ యువ నాయకులు సల్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు.ప్రజ్ఞాపూర్లో ని బిజెపి పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ...బిఆర్ఎస్ నేత వంటేరు ప్రతాపరెడ్డి గ్రామ దళితుల భూములను తక్కువ రేటుకు స్వాధీనం చేసుకుని ప్లాట్లు చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఊర చెరువు కాలువలను మూసివేసి కబ్జా చేయడం, ఎన్నికల సమయంలో పార్టీలు మార్చి కార్యకర్తలను మోసం చేయడం, హరీష్ రావు ఫోన్ చేసి కెసిఆర్ ను ఓడించాలని ఫోన్ చేసినట్లు చెప్పిన మాటలు వాస్తవం కాదా "కోట మైసమ్మ సాక్షిగా " ప్రమాణం చేస్తా అని ప్రజలను తప్పుదోవ పట్టించిన మాటలు ఆయన గుర్తు చేశారు.చెరువు నీళ్లు పొంగి కాలనీల్లోకి వచ్చి ప్రజలు ఇబ్బందులు పడుతుంటే, సమస్యల పరిష్కారానికి ముందుకు రాకుండా రాజకీయ అనుభవం లేని కొంతమంది బిఆర్ఎస్ నాయకులు మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ పై వ్యక్తిగత ఆరోపణలు చేస్తే అవసరమైతే న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతేకాకుండా మీడియా ముందు బీజేపీ నాయకుల గురించి ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదు అని సల్ల శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు కొలుపుల నరేందర్, వడ్డేపల్లి ప్రసాద్, తలారి రాజు, మంగళపల్లి సత్యనారాయణ, శ్రీరామకృష్ణ, బద్రి పాండే, నర్సి రవి, ఇలా బాబు, గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ దుర్వినియోగంపై పోలీసులకు ఫిర్యాదు చేసిన గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి నాయకులు



**గజ్వేల్ సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)** గజ్వేల్ పట్టణంలో ముట్రాజ్ పల్లి రోడ్డు లో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని కొందరు ప్రైవేటు వ్యక్తులు, రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు వారి వ్యక్తిగత మీడియా సమావేశాలకు వాడుకోవడం చట్టరీత్య నేరం 21-09-2025 ఆదివారం రోజున కొందరు ప్రైవేటు వ్యక్తులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని దుర్వినియోగానికి పాల్పడ్డారు వారికి ఎటువంటి ప్రభుత్వ బాధ్యతలు లేకున్నా వారి సొంత వ్యవహారాలకు మీడియా సమావేశాలు నిర్వహించుకోవడం చట్ట వ్యతిరేక చర్యగా భావిస్తుంది అని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ ఆధ్వర్యంలో గజ్వేల్ పోలీస్ స్టేషన్లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ప్రవేట్ వ్యక్తులు వాడటాన్ని ఫిర్యాదు చేయడం జరిగింది. సిద్దిపేట జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు కుడిక్యాల రాములు, సిద్దిపేట జిల్లా బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు నత్తి శివకుమార్, సిద్దిపేట జిల్లా బిజెపి కౌన్సిల్ సభ్యులు చెప్యాల వెంకటరెడ్డి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ బిజెపి ప్రధాన కార్యదర్శులు నాయిని సందీప్ కుమార్ మదుగురి నరసింహ ముదిరాజ్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ బీజేపీ కార్యదర్శులు చిక్కుడు ప్రసాద్ పంజాల శివకుమార్ గౌడ్, బిజెపి నాయకులు నాగు ముదిరాజ్, మంద వెంకటేశ్, కాళ్ల సాయికుమార్, బత్తిని నరేష్, శివలింగు బాలరాజ్, తుప్పతి నరేష్, చిక్కుడు సాయి, కోటే స్వామి తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం ౹ ఎన్ సీ రాజమౌళి




**గజ్వేల్ సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)** లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం అని మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి అన్నారు. మంగళవారం గజ్వేల్ మాతాశిశు ఆరోగ్య కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అల్పాహార పంపిణీ ఐదవ వ సంవత్సరం 84వ రోజుకు చేరుకుంది. కీర్తిశేషులు దూబకుంట గోదావరి, నాగభూషణం జ్ఞాపకార్థం వారి కుమారుడు దూబకుంట లచ్చయ్య సౌజన్యంతో, అల్పాహారం నేటి నుండి వచ్చే 15 రోజుల వరకు నిర్వహించే కార్యక్రమం ప్రారంభించిన తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ... లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం అని ప్రతి రోజు ప్రభుత్వ దవాఖాన వద్ద అల్పాహారం పంపిణీ చేయడం వివిధ సందర్భాల్లో అన్నదాన కార్యక్రమాలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులను అభినందించారు.అనంతరం స్థానిక ఆర్యవైశ్య యువ నాయకుడు ఉప్పల ప్రవీణ్ జన్మదినం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య,లయన్ సంజయ్ గుప్తా, లయన్ పరమేశ్వర చారి,లయన్ మల్లేశం గౌడ్,లయన్ నేతి శ్రీనివాస్,లయన్ గుడాల రాధాకృష్ణ,లయన్ దొంతుల సత్యనారాయణ,లయన్ డాక్టర్ కుమారస్వామి, లయన్ టీచర్ సత్యనారాయణ,లయన్ తాటి రాములు,లయన్ టీచర్ సంతోష్, లయన్ సామ శ్రీధర్, దూబకుంట లక్ష్మయ్య,రాము, దుబకుంట లచ్చలు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు బ్యూటీషియన్ పై శిక్షణ



**గజ్వేల్ సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)** గజ్వేల్ లోని ముట్రాజ్ పల్లి మోడల్ స్కూల్ విద్యార్థినులకు బ్యూటీ అండ్ వెల్ నెస్ పై ఇంటర్న్ షిప్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డా. వన్నెసా తెలిపారు. విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొ దించేందుకు గజ్వేల్ లోని పలు బ్యూటీ పార్లల్లో శిక్షణ ఇప్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ట్రెనింగ్ పదిరోజుల పాటు ఉంటుందని వెల్లడించారు.పిల్లలు పుస్తకాలకే పరిమితం కాకుండా ప్రాక్టికల్ శిక్షణ పొందడం ఎంతో అవసరమని కో ఆర్డినేటర్ కిషన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ ట్రె నర్ లింగాల ప్రశాంతి, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న గజ్వేల్ ఎస్సై రఘుపతి గౌడ్




**గజ్వేల్ సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)** గజ్వేల్ లోని వినాయక ఫర్నీచర్స్ దగ్గర తొగుట గ్రామానికి చెందిన చింత లక్ష్మి అనే మహిళ షాప్ ముందున్న మెట్లు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తూ అదుపు తప్పి, పక్కనే ఉన్న సర్వీస్ వైర్లను ఆసరా కోసం చేతితో పట్టుకొనగా కరెంట్ షాక్ తగిలి కిందపడినది. అదే సమయంలో అటుగా వెళ్తున్న గజ్వేల్ ఎస్సై వి.రఘుపతి తన సిబ్బంది సంతోష్, స్వామి స్థానికులతో కలిసి అంబులెన్స్ రప్పించి క్షతగాత్రురాలిని గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించి, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.

## పోపా"కమిటీ చైర్మన్ గా కృష్ణ దయాసాగర్



**సిద్దిపేట, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):-** సిద్దిపేట పట్టణ పద్మశాలి అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (పోపా) అడ్ హక్ కమిటీ చైర్మన్ గా డాక్టర్ పేర్ల కృష్ణ దయాసాగర్ ను నియమించినట్టు పోపా వ్యవస్థాపక అధ్యక్షులు బూర మల్లేశం తెలిపారు .అడ్ హక్ కమిటీ చైర్మన్ డాక్టర్ పేర్ల కృష్ణ దయాసాగర్ మాట్లాడుతూ కమిటీ ఆధ్వర్యంలో పోపా భవనం పునరుద్ధరణకు కొత్త సభ్యత సేకరణ, పోపా సంఘమునకు ఎన్నికల నిర్వహించుట లాంటి కార్యక్రమాలు చేపడతానని తెలిపారు. సిద్దిపేట పట్టణంలోని పద్మశాలీ ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, ప్రభుత్వ టీచర్లు, రిటైర్డ్ టీచర్లు, లెక్చరర్ లు, ఎంబిబిఎస్ డాక్టర్లు ,ఇంజనీర్లు, అడ్వకేట్స్ లు అత్యధికంగా సభ్యత్వ తీసుకొవాలని తెలిపారు. వివరాలకు సెల్ 9490243095 ను సంప్రదించగలరు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు డా. కస్తూరి సతీష్, ఉపాధ్యక్షులు జోగు భిక్షపతి,ప్రధాన కార్యదర్శి బూర మల్లేశం, ప్రచార కార్యదర్శి ముదిగొండ శ్రీనివాస్ లు ఉన్నారు.